తెలుగు దినపత్రిక

ప్రభాత **జయభేరి**

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

JAYABHERIDAILY.COM

31-01-2025
శుక్రవారం
మల్కాజిగిరి

సంపుటి : 02 | సంచిక : 139 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి




# ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు ఆరా

**జయభేరి, విజయవాడ, జనవరి 31**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎన్డీయే పక్షాలు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని పని చేయాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎం.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఏ ఎన్నికలొచ్చినా సుస్థిర పాలన ఉంటుందని హామీ ఇచ్చారు. కొత్తగా గెలిచిన, వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని చంద్రబాబు సూచించారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్ లో ఉండొద్దని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, రాష్ట్రానికి రాబోతున్న పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నాం. అలా అని రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడం లేదు. కానీ గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో

...మిగతాది 2 లో

# 2047 నాటికి వికసిత్ భారత్



పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు.

- **2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు**
- **ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది**
- **ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ**

**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 31:**

పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసన దోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు. సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక

...మిగతాది 2 లో



# సత్వర వైద్యానికి కట్టుబడి ఉన్నాము

**జయభేరి, హైదరాబాద్, జనవరి 31:**

రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా ఆసుపత్రికి కొత్త హంగులు అద్దేందుకు.. ఆసుపత్రిని మరో వందేళ్లు ప్రతిష్టాత్మకంగా నిలిపేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇవాళ హైదరాబాద్ గోషామహల్ ఏరియాలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 11 గంటల 40 నిమిషాలకు శంకుస్థాపన చేశారు. ఈ భూమి పూజలో భట్టి, దామోదర, కేకే పలువురు పాల్గొన్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో, 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించనున్నారు. 26.30 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న భవనం కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా నిర్మించాలని నిర్ణయించారు.వచ్చే వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక వసతులతో.. నూతన భవన నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారు. నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్స్‌కు ప్రత్యేకంగా హాస్టల్ భవనాల నిర్మాణానికి సూచనలు చేశారు. పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలోనూ తగు జాగ్రత్తలు పాటించాలని సీఎం తెలిపారు. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలని.. అవసరమైనచోట ఇతర మార్గాలను

...మిగతాది 2 లో

## ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2 లో

# కేసీఆర్ గర్జన

## ఫామ్ హౌస్ లో రేవంత్ పై ఫైర్



**జయభేరి, హైదరాబాద్, జనవరి 31**

రాష్ట్రంలో మళ్లీ కరెంట్ కోతలు వచ్చాయి.. మంచి నీళ్లకు కరువు వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు ప్రశ్నిస్తే పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుందని విమర్శించారు. ఇక లాభం లేదు, ప్రత్యక్ష పోరాటానికి రెడీ అవ్వాలని అధినేత క్యాడర్‌కు పిలుపునిచ్చారు.ఎర్రవెల్లి వ్యవసాయక్షేత్రంలో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కోహీర్, జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల నేతలు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి హరీష్‌రావు అందరు నేతలను కేసీఆర్‌కు పరిచయం చేశారు. తర్వాత.. ప్రభుత్వ పథకాల అమలు లోపాలు, కాంగ్రెస్ ప్రభుత్వ ఫెయిల్యూర్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు కేసీఆర్.ఈ సందర్భంగా ఆయన చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదన్నారు. ప్రస్తుతం పథకాలన్నీ గంగలో కలిశాయన్నారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయన్నారుమళ్లీ కరెంట్ కోతలు, నీళ్ల కరువు వచ్చిందని వ్యాఖ్యనించారు. గురుకులాల్లో అన్ని సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. ఇన్ని రోజులు నేను మౌనంగా ఉన్నా.. గంభీరంగా చూస్తున్నా.. తెలంగాణ

...మిగతాది 2 లో



# రైతు భరోసా డబ్బులు వేయండి

- **ఇది కొనసాగుతున్న పథకమే**
- **ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి..?**
- **కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**జయభేరి, హైదరాబాద్:**

ఎన్నికలు గ్రాడ్యుయేట్లు టీచర్లకే పరిమితం. రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు. ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు. అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే. రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే. ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే ఊరుకునేది లేదు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే

...మిగతాది 2 లో



# తగిన సమయం అంటే ఎంత?

- స్పీకర్ ను ప్రశ్నించిన సుప్రీం

**జయభేరి, న్యూ ఢిల్లీ, జనవరి 31:**

పార్టీ ఫిరాయించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. 10 నెలలు అవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదన్న బిఆర్ఎస్ తరపున లాయర్ వాదించారు. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత అని స్పీకర్ ను సుప్రీం ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసే వరకా? అని కోర్టు చురకలంటించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెబుతానని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. విచారణ వచ్చే వారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## రైతు భరోసా డబ్బులు వేయండి

అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తరుణంలో చేతికందే సొమ్మును కూడా ఆపేస్తే రైతు నోట్లో మట్టికొట్టినట్లే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమన్నారు. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమన్నారు. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో, దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయక పోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్దిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన 3 పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ గర్జన

శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకి చూపించి మెడలు వంచుతామన్నారు కేసీఆర్. తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు కరోనా వచ్చినా రైతుబంధు ఆపలేదన్నారు. అలానే రైతుబీమా ద్వారా ఎంతోమంది అన్నదాతలకు మేలు జరిగిందన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ వాళ్లు గుణపాఠం చెప్పారని.. బీఆర్ఎస్ నేతలతో మీటింగ్‌లో కేసీఆర్ చెప్పుకొచ్చారు. తాను చెప్పినా వినలేదని.. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని వ్యాఖ్యనించారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు టెండర్లు ఎందుకు పిలవరు.. వాటిని అడ్డుకోవడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని BRS క్యాడర్‌కు కేసీఆర్ పిలుపునిచ్చారు.

## సత్వర వైద్యానికి కట్టుబడి ఉన్నాము

కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకుల వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లోని రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలని సూచించారు. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు నిర్మించాలని ఆదేశించారు. విదేశాల్లో స్థిరపడ్డవారు స్వదేశానికి వచ్చేందుకు 2, 3 రోజులు పడుతున్న నేపథ్యంలో.. ఆ సమయాన్ని దృష్టిలో ఉంచుకొని మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు ఉండాలని సీఎం సూచించారు. అవయవాల మార్పిడి.. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆసుపత్రిలో అడుగు పెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని... ఆసుపత్రికి వచ్చామనే భావన రోగులకు కలగకుండా ఉండేలా సర్వ హంగులతో నిర్మించాలని సీఎం సూచించారు.ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు చేర్పులను సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లకు సరిపడా OP కౌంటర్ల నిర్మాణం చేయాలని ఆదేశించారు. నయా ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు ఆరా

పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ పని చేయాలి. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని చంద్రబాబు అన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలని, చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని సూచించారు. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలని, ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, అప్పుడే ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని సీఎం అన్నారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చంద్రబాబు తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్న ఆయన.. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని చెప్పారు. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు మన యువతకు వస్తాయని ఆకాంక్షించారు.రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణాగుంటూరు నియోజకవర్గాలు, శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు 3న నోటిఫికేషన్, 27న ఎన్నికలు, మార్చి 3న జరగనుంది. కాగా ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణాగుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్ధులుగా పోటీలో దింపింది.

## 2047 నాటికి వికసిత్ భారత్

బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు. ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశం& ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారు& వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

# ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా



**2025, 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది. బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది..**

ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973, 74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు.నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.." కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయాకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని" చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి..నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్‌గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది.ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది.2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. అయితే 2025లో ఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి మాత్రమే టాక్స్ విధించాలని కోరుతున్నారు. అంటే రూ. 10లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారికి 10శాతం రూ. 20లక్షలకు పైగా ఉన్నవారికి 20శాతం.. రూ. 30లక్షలకు పైగా ఉన్నవారికి 30శాతం టాక్స్ విధానం ప్రవేశపెడితే అన్ని వర్గాలకు లాభదాయకమని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్.ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. 2014లో 3కోట్ల 65లక్షలమంది ఐటీ ఫైల్ చేయగా.. అది 2024కు రెట్టింపు అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్స్ ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019, 20కాలంలో కార్పొరేట్ పన్ను రూ. 5లక్షల56వేల 876 కోట్లుంటే.. ఆదాయ పన్ను రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం.. ఉద్యోగుల్లో కలిగిన అవేర్‌నెస్ కారణంగా తర్వాత ఏడాది నుంచి ఇన్‌కం టాక్స్ రెవెన్యూ పెరుగుతూ వచ్చింది. కేవలం ఈ నాలుగేళ్లలోనే ఆదాయం పన్ను మూడింతలు పెరిగింది. 2023, 24 పన్ను వసూళ్ల లెక్కలు చూస్తే.. ఇన్‌కం టాక్స్ రూ. 11లక్షల 56వేల కోట్లయింతే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 10లక్షల కోట్లు మాత్రమే.ఆదాయంపన్ను వసూళ్లు నాలుగురెట్లు పెరిగితే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు నానాటికీ తగ్గుతూ వస్తున్నాయి. 2019 నుంచి 2022వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ కంటే కార్పొరేట్ పన్ను వసూళ్లే అధికంగా ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ మారింది. దీనికి మెయిన్ రీజన్ డిజిటల్ ఎకానమీ పెరగడమే. గతంలో కంటే.. ఇప్పుడు ఏ ట్రాన్సాక్షన్ జరిగినా ఐటీ నోటీస్‌కు వెళ్తోంది. ఏ ట్రాన్సాక్షన్ జరిగినా పాన్ కార్డ్ మేండేటరీ కావడంతో.. డైరెక్ట్‌గా ఐటీకి ఇన్ఫర్మేషన్ చేరుతోంది. అంతేకాదు ప్రాపర్టీ సేల్‌లో కూడా పాన్‌కార్డ్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం. అలాగే రూ. 50లక్షలు దాటిన ఏ కొనుగోలు అయినా 1శాతం టీడీఎస్ తప్పనిసరి చేసింది. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఐటీ డిపార్ట్‌మెంట్‌కు డిఫాల్ట్‌గా డేటా షేరింగ్ జరుగుతుండడంతో ఎక్కడ ఏ భారీ ట్రాన్సాక్షన్ జరిగినా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలిసిపోతోంది. అంతేకాదు 2023లో ఐటీ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను అడాప్ట్ చేసుకోవడంతో.. ప్రతి లెక్కా పక్కాగా ఐటీకి తెలిసిపోతోంది. అందుకే భారీగా పన్ను ఆదాయం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ. 10లక్షల వరకు ట్యాక్స్ మినహాయిస్తే ప్రభుత్వంపై రూ. 50వేల నుంచి రూ. లక్షకోట్ల వరకు భారం పెరిగే అవకాశం ఉంది. అయినా కేంద్రం వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెంచేందుకు స్లాబ్ సిస్టమ్‌లో చేంజ్ తీసుకురావచ్చన్న చర్చ జరుగుతోంది.భారత్‌ బ్రిటన్‌ను పక్కకు తోసి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇదెలా సాధ్యపడింది? ఇందులో కేంద్ర ప్రభుత్వ చొరవ ఉందంటున్నారు నిపుణులు. గత 20ఏళ్లలో ఇతర దేశాలకంటే భారత్ ఐటీ రంగంలో వడివడిగా ముందుకు సాగింది. ఐటీ ఆధారిత సేవలు, ఉత్పత్తుల రంగంలో భారత్ అగ్రగామిగా ఉంది. సేవల రంగంలో కూడా మిగతా అభివృద్ధి చెందిన దేశాల కంటే భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా ఐటీ, సేవల రంగాల్లోనే వస్తున్నాయి. ఇతర కీలక రంగాలలో ఎఫ్‌డీఐలను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తిరంగంలో వృద్ధి ఆశాజనకంగా లేదు. ఈ రంగాలపై కేంద్రం ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉందంటున్నారు నిపుణులు. ఉద్యోగాల సృష్టి చేయలేని ఆర్థికాభివృద్ధి వల్ల ఎటువంటి లాభం లేదని గత కొన్నేళ్ల అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఉపాధి, ఉద్యోగాలు లేకుండా ఉన్న యువత సంఖ్య 20కోట్లుగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిపైనా ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.2008, 2009 సంవత్సరాలలో భారత్ అత్యధిక స్థాయిలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల్ని, 2.5 శాతం జీడీపీ మేర ఆకర్షించింది. కానీ, ఆ మొత్తం క్రమంగా తగ్గిపోతూ 2021 నాటికి 1.4 శాతానికి చేరింది. నిరుద్యోగిత పెరుగుదల వల్ల ప్రజల పొదుపు గణనీయంగా పడిపోయింది. క్యాపిటల్ ఫార్మేషన్‌లో కీలకమైన పొదుపు మొత్తాలు సన్నగిల్లడంతో.. కేంద్ర ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు వివిధ మార్గాల ద్వారా అప్పులు తెచ్చుకొంటోంది. అయితే 2023నుంచి మళ్లీ పెట్టుబడులు గాడిలో పడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ లెక్కల ప్రకారం 2024-25 తొలి అర్ధభాగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా ఎగిశాయి. ఏప్రిల్-సెప్టెంబర్‌లో 29.79 బిలియన్ డాలర్లు అంటే రూ. 2.4 లక్షల కోట్లు వచ్చాయి. ప్రధానంగా సర్వీసులు, కంప్యూటర్, టెలికం, ఫార్మా రంగాలకు పెట్టుబడులు పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. గతేడాది ఇదే కాలంలో 20.5 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు మాత్రమే లభించాయి. ఈ ఏడాది రెండో త్రైమాసికం జులై-సెప్టెంబర్ లో ఎఫ్‌డీఐలు 43 శాతం వృద్ధితో 13.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది ఓరకంగా నిరుద్యోగితను తగ్గించే అవకాశం ఉంది. అయితే బడ్జెట్‌లో పరిశ్రమలకు ఉంకా ఊతం వచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని వ్యాపారవేత్తలు మాట.

## విద్యా సంస్థల్లో పరిశోధనలకు పెద్దపీట

✍ జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 31:

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో రైతులు, సైనికులు, సైన్స్‌తో పాటు పరిశోధనలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పవర్ హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. దేశంలోని విద్యా సంస్థల్లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 50 వేల కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించాము. మధ్యతరగతి గృహాలు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అలాగే చిన్న వ్యాపారులకు సైతం రుణాలను రెట్టింపు చెసినట్లు చెప్పారు.మహాకుంభ్‌లో ఉత్సవం జరుగుతోందని, మౌని అమావాస్య నాడు జరిగిన ప్రమాదం పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నానని అన్నారు. భారతదేశంలో నిర్మించిన గగన్‌యాన్‌లో భారతీయ పౌరుడు అంతరిక్షంలోకి వెళ్ళే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. కొన్ని రోజుల క్రితం స్పేస్ డాకింగ్‌లో విజయం సాధించడం వల్ల భారతదేశం తన స్వంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉండటానికి మార్గం మరింత సులభతరం చేసిందన్నారు. దేశంలో మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. విద్యకు ఎవ్వరు కూడా దూరంగా ఉండకూదనే ఉద్దేశంతో మాతృభాషలో విద్యకు అవకాశాలు అందిస్తున్నామన్నారు. 13 భారతీయ భాషల్లో వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహించడం ద్వారా భాష సంబంధిత అడ్డంకులు తొలగుతాయని భావించామని, అందుకే భాషా పరంగా ప్రాముఖ్యత ఇచ్చామన్నారు రాష్ట్రపతి ముర్ము. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.యువత విద్య, వారికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం కూడా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోంది. దేశం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని, మోదీ మూడో టర్మ్‌లో దేశంలో 3 రెట్లు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు.



**ప్రసంగంలోని హై లెట్స్ :** మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం గత ప్రభుత్వాల కంటే మూడు రెట్లు వేగంగా పనిచేస్తోంది. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలో అవతరిస్తుందనే అంచనాలు ఉన్నాయి.

**పేదరిక నిర్మూలన, సంక్షేమం :** పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తున్నాం.

**ఇళ్ల కల సాకారం :** మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు మూడు కోట్ల కుటుంబాలకు అదనంగా ఇళ్లు నిర్మించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం.

**ఆరోగ్య సంరక్షణ :** ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తున్నాం.

**రైలు మార్గాల్లో విప్లవాత్మక మార్పులు:** అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టుతూ దేశ రవాణా వ్యవస్థను ఆధునీకరిస్తున్నాం.

**విద్యా రంగంలో ప్రగతి :** విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను అందిస్తున్నాం. నూతన విద్యా విధానం ద్వారా ఆధునిక విద్యా వ్యవస్థను నిర్మిస్తున్నాం.

**సంస్కరణలు, కొత్త నిర్ణయాలు :** సంస్కరణలను వేగవంతం చేస్తూ, ఒకే దేశం -ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు వంటి సాహసోపేత నిర్ణయాలను అమలు దిశగా తీసుకెళ్తున్నాం.

**మహిళల సాధికారత :** దేశంలోని కార్పొరేట్ సంస్థల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తూ దేశ గర్వించేలా చేస్తున్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలను సాధికారత కల్పిస్తున్నాం. **లక్ష్యం:** 3 కోట్ల మంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చడం.

**నూతన ఆవిష్కరణలు, పరిశోధన :** భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చే లక్ష్యంతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం.

**టెక్నాలజీ రంగంలో పురోగతి :** కృత్రిమ మేధ (AI) రంగంలో భారత ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. మన గగన్‌యాన్ మానవ సహిత అంతరిక్ష ప్రయోగం త్వరలోనే అంగారక యాత్రకు ముందడుగుగా నిలవనుంది. స్పేస్ డాకింగ్ టెక్నాలజీ ప్రయోగం చేసి ఇస్రో మరో విజయం సాధించిం.

**వ్యాపార, ఎగుమతుల ప్రోత్సాహం :** ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇకామర్స్ ఎగుమతి కేంద్రాలు లాంటి చర్యలతో అన్ని రంగాల్లో వ్యాపారాలను అభివృద్ధి పరుస్తున్నాం.

**సైబర్ భద్రతపై దృష్టి :** సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లు వంటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటున్నాం.

**భారత డిజిటల్ విజయాలు :** భారత్ డిజిటల్ టెక్నాలజీ రంగంలో ప్రపంచ వేదికపై కీలక పాత్ర పోషిస్తోంది. యూపీఐ లావాదేవీలు అభివృద్ధి చెందిన దేశాల ప్రశంసలు అందుకున్నాయి. ఈ అభివృద్ధి వేగంగా కొనసాగిస్తూ భారత్‌ను అగ్రశ్రేణి దేశంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఇవే మా ఘన నివాళులు


- తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు
- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ ఉద్యమ కెరటం ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) జయంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ జయంతి వేడుకల్లో ఆ మహనీయుని చిత్రపటానికి పలువురు నాయకులతో కలిసి కౌడే మహేష్ కురుమ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. విప్లవ గీత రచయిత, తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆ మహనీయుడి జయంతి వేడుకలను రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేస్తూ తాజా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని, సమాజంలో అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక అని స్మరించుకున్నారు. గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కౌడే మహేష్ కురుమ.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు), మేడ్చల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, సముద్రం సాయికుమార్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లద్దిపీర్ల మురళీ గౌడ్, పత్తి శంకర్, రామన్న సంతోష్ గౌడ్, సల్ల వెంకటేష్ యాదవ్, పెగుడ శ్యామ్ రావు, రాజబొల్లారం పాషా, నాగేష్, పుట్ట లక్ష్మీ నర్సింహ్మ ముదిరాజ్, నాగేష్ గౌడ్, సుదర్శన్, రాజు మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పరవాడ ఎంపీడీవోను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**జయభేరి, పరవాడ:**

పరవాడ ఎంపీడీవో శ్యాంసుందర్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 29న అనకాపల్లి కలెక్టర్ విజయ్ కృష్ణన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఎంపీడీవో ఇష్టం వచ్చినట్టు మాట్లాడటంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. మద్యం తాగి వీడియో కాన్ఫరెన్స్లో సమావేశంలో పాల్గొన్నట్లు. విచారణలో నిర్ధారణ అవ్వడంతో కలెక్టర్ పరవాడ ఎంపీడీఓ పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

## రాష్ట్రప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**జయభేరి, దేవరకొండ :**

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పట్టణ ఆర్యవైశ్య సంగం సాంస్కృతిక కార్యదర్శి వాసవి క్లబ్ రీజన్ చైర్మన్ నీల సంజీవ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలపై అవగాహన లేదు

- స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 31 :**

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు ఎంపిటీసీలు, మున్సిపల్ చైర్మన్లు జెడ్పిటిసిలు జడ్పీ చైర్మన్లు లేక గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రాజ్యమేలుతుందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ప్రతి గ్రామపంచాయతీ, మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు, 136 మున్సిపాలిటీలు స్పెషల్ అధికారుల కంట్రోల్లోకి వెళ్లాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరోక్షంగా ప్రెసిడెంట్ రూల్ నడుస్తుందని తెలిపారు. ప్రస్తుత అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాక తెలంగాణ రాష్ట్రాన్ని అధికారుల చేతుల్లో పెట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు గతంలో ఇచ్చిన కేసీఆర్ పథకాలను అభివృద్ధిని నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ నిరంకుశ ధోరణి ఉందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సెక్రెటరీ లో తప్ప గ్రామాలలో పట్టణాలలో ప్రజా ప్రతినిధులు లేకుండా చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఎప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు కారణం కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి స్థానిక పంచాయతీ మున్సిపల్ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టుకునే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్ అసమర్ధ ఏడాది పాలనకు ప్రజలు చీ కొడుతున్నారని ఎన్నికలు పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని, ఓడిపోతారమనే భయంతో రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా పబ్బం గడుపుతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇచ్చిన హామీలు ఎక్కడ కూడా అమలు చేయలేదని అమలు చేయలేని హామీలతో ఎన్నికలలకు పోతే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని ఆందోళనతో భయంతో స్థానిక సంస్థల ఎన్నికలకు రేవంత్ రెడ్డి దూరంగా ఉన్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్లు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వెన్నుల వణుకు పుట్టి జనుకుతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. పాలన చేతకాకపోతే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి రాజీనామా చేస్తే ప్రత్యక్షంగా ప్రెసిడెంట్ రూల్ పెట్టుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారాన్ని కాపాడుకోవడానికి పూటకో అబద్ధం చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక విధంగా చెప్పాలంటే ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను వంచిస్తున్న దుర్మార్గ ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే ఒకటి లేదా రెండు రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం దివాలా అంచుల్లో ఉందన్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ 1,38 కోట్ల అప్పు చేసిందన్నారు అప్పు చేసిన మొత్తం ఏ సంక్షేమ పథకానికి ఇచ్చారు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇంకో 50 వేల కోట్ల అప్పు కోసం బ్యాంకర్ల చుట్టూ కంపెనీల చుట్టూ అప్పుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చిప్పలు పట్టుకుని తిరుగుతున్నారని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ రానటువంటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుబీలో నెట్టారన్నారు అన్ని రంగాల వ్యాపారాలు కుదేలైనాయని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో క్లినిక్ ప్రారంభం

- గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం - ఆస్పత్రి ప్రెసిడెంట్ శివ రామకృష్ణ



**జయభేరి, జనవరి 31:**

మూడుచింతలపల్లి లో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నూతనంగా క్లినిక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆస్పత్రి ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నూతనంగా క్లినిక్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద ప్రజలు మరియు ఆస్పత్రికి రాలేని వారు ఇక్కడ ప్రారంభించిన క్లినిక్ లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, గడ్డలు, కణతులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, , చర్మ సమస్యలు వంటి వాటికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆపరేషన్ అవసరం అయితే మెడిసిటి ఆస్పత్రికి తరలించి ఆపరేషన్ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కామిడి మధుసుధన్ రెడ్డి, కామిడి వెంకట నరసింహారెడ్డి, సదాశివ రెడ్డి, సోలాగోని రాజుగౌడ్, అత్వేల్లి రాజుగౌడ్, ప్రిన్సిపల్ నేగి, వైద్యులు సుదర్శన్, సీఈఓ ఇనేష్, సీఏఓ సత్యంరెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జీ కుమారస్వామి, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో రామయ్యది విశేషమైన పాత్ర

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని ZPHS స్కూల్ హెడ్ మాస్టర్ టీ. రామయ్య రిటైర్మెంట్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, రామయ్య విద్యా సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. "రామయ్య తన సేవా విరుద్ధమైన పట్టుదలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేషమైన పాత్ర పోషించారు. ఆయన సేవలు మరువలేనివి" అని కొనియాడారు. ఈ వేడుకలో ఎంఇఓ శ్రీనివాస్, మేడిపల్లి హెడ్ మాస్టర్ సత్యప్రసాద్, పీర్జాదిగూడ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం రామయ్యకి సన్మానం చేసి, ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సన్మానించిన కేటీఆర్



**జయభేరి, మేడ్చల్ :**

ఐదేళ్ల పాటు మున్సిపల్ చైర్పర్సన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించి ఈ నెల 26 పదవి విరమణ చేసిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి దంపతులను శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి చైర్పర్సన్ దంపతులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు

- అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు



**జయభేరి, గజ్వేల్, జనవరి 31 :**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య హెచ్చరించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం పరిధిలోని ఇంటి నిర్మాణ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మాణం చేపట్టిన వాటిని పరిశీలించారు. పట్టణ పరిధిలో కొత్తగా ఇంటి నిర్మాణం చేయదలచిన వారు పురపాలక సంఘ కార్యాలయం నుంచి అనుమతి పొందిన తరువాతనే నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు.

## గజ్వేల్ లో కొత్తగా వైష్ణవి ఎంటర్ప్రైజెస్



**జయభేరి, గజ్వేల్, జనవరి 31 :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో దర్శిని హోటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ అండ్ హోమ్ నీడ్స్ షాప్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ విష్ణు మాట్లాడుతూ వైష్ణవి ఎంటర్ప్రైజెస్ మా వద్ద అన్ని రకాల ఎలక్ట్రానిక్ అండ్ హోం నీడ్స్ అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులు లభించునుఅని వినియోగదారుల సంతృప్తి మా సంతృప్తి అని లాభాపేక్ష లేకుండా సరసమైన ధరలకు అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మబడును అని, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని తెలిపారు., ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## నవ వధువుకు పుస్తెమెట్టెలు అందజేతా

- మార్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్

**జయభేరి, మార్కుక్, జనవరి 31 :**

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నిల కవిత ఐలయ్య కూతురు రాధిక వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మ్యకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, కొట్టాల మహేష్ రామచంద్రం తదితరులు వున్నారు

## మైనంపల్లి కి స్వాగతం పలికిన అనిల్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 31 :**

గజ్వేల్ పర్యటనలో భాగంగా మనోరాబాద్ మండల కేంద్రంలో మైనంపల్లి హన్మంతరావు ను సిద్దిపేట జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. రాబోవు స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్, పిట్ల రాజు, మహబూబ్, సల్మాన్, నదీమ్, ప్రవీణ్, భరత్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎమ్మార్వో కు సన్మానం చేసిన బిజెపి నాయకులు



**జయభేరి, ములుగు, జనవరి 31 :**

ములుగు మండల్ తాసిల్దార్ గా షేక్ ఆరిఫా గురువారం బాధ్యతలు స్వీకరించారు.మండల బిజెపి నాయకులు వారిని కలిసి సన్మానించారు. అలాగే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. రెవెన్యూలో ఇలాంటి అక్రమాలకు తావు లేకుండా చూడాలని వారిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నాయకులు మనోరాబాద్ ఇన్చార్జి. పల్లె రమేష్ యాదవ్, సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా జిఎస్ కట్ట భాగ్యలక్ష్మి,మండల ఉపాధ్యక్షుడు బాబు ,కరుణాకర్ ,మణికంఠ, నర్సింలు,

## ఎమ్మార్వో ఆరిఫాకు ఘన సన్మానం



**జయభేరి, మార్కుక్, జనవరి 31 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల ఎమ్మార్వో గా నిధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎమ్మార్వో ఆరిఫా ను గురువారం బిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి,సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మర్కుక్ మండలంలో ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన ఆరిఫా ప్రజల మన్నన పొందారని, రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మంచి అధికారిగా గుర్తింపు పొందిన ఆరిఫా ఎక్కడ ఉన్న మర్కుక్ మండల ప్రజల అభిమానం ఎప్పటికి ఉంటుందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్



**జయభేరి, గజ్వేల్, జనవరి 31 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పదవీకాలం ఐదు సంవత్సరాలు విజయవంతంగా ఇటీవల పూర్తయిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు ఎటువంటి గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా అందరిని సమన్వయం చేస్తూ గజ్వేల్ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తనదైన శైలిలో పనిచేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ NC.రాజమౌళి అభినందనీయుడు అని అన్నారు .ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మెదక్ మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ మాత త్యాగం, ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఆర్య వైశ్యులు కష్టం, తెలివి, సేవలో ముందుంటారు
- వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- పాతూరు, కొత్తూరు ఆలయాల్లో అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ
- నగరంలో ఆర్యవైశ్యులకు ఇళ్లు, ఇంటి పట్టాలు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**జయభేరి, అనంతపురం :**



కష్టపడి పని చేసే తత్వం, తెలివిగా వ్యాపారం చేసే సత్తా, సేవా కార్యక్రమాల్లో ముందు గుణం ఆర్యవైశ్యుల సొంతమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో శుక్రవారం జరిగిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో, పూర్ణ కుంభాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి పండితులు, ఆలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. రెండు ఆలయాల్లో అమ్మావార్లకు అధికారికంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు అమ్మవారి శాల నందు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల దైవం అయిన వాసవీ మాత భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారు భూమిని విడిచి వెళ్లే సమయంలో తాను ఆదిపరాశక్తి అవతారమని, స్త్రీల గౌరవాన్ని, ధర్మాన్ని కాపడటానికి వాసవీమాత అవతారంలో వచ్చారని పురాణాలు చెబుతున్నాయన్నారు. వాసవీ మాత సందేశాల్లో త్యాగం, శాంతి, కలిసి బతకడం వంటి కీలకమైన విలువలను నిలబెట్టేలా ఆర్య వైశ్యులు జీవిస్తున్నారన్నారు. వాసవీ మాత మనకు నేర్పించిన పాఠాలు ఎంతో గొప్పవని.. ప్రపంచంలో శాంతి స్థాపనకు ఉపయోగపడతాయన్నారు. అందకే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి హామీని నెరవేర్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పెనుగొండలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఆర్య వైశ్యులకు మొదటి నుంచి కష్టపడే తత్వం ఉందని, తెలివితేటలతో వ్యాపారాలు చేసి మిగిలిన వర్గాలకు సాయంగా ఉన్నారన్నారు. వారికి మోసం చేయడం తెలియదని.. సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 140కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. పేద ఆర్యవైశ్యులకు సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశ్యులకు నగరంలో స్థలాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. వారికి త్వరలోనే ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు అమ్మవారి శాల ఆలయ కమిటీ సభ్యులు మచ్చా నర్సింహులు, మిట్ట ఆంజనేయులు, మనోజ్, సూర్య ప్రకాష్, తాటి మధు, కృష్ణం రఘు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రత్నమయ్య, పాతవూరు ఆలయ కమిటీ సభ్యులు చల్లా కృష్ణరంగయ్య, గర్జాల నాగరాజు, పిన్ని నాగరత్నం, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మికి ఫెడరేషన్ డైరక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రాయలసీమ బలిజ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, కార్పొరేటర్ బాబా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, శీన, టీడీపి నాయకుడు చెరుకుతోట పవన్ కుమార్ ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది

- పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వంగ పెద్దన్న పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి మరియు ఉపాధ్యాయులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికీ అతిథులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంగ పెదన్న గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ,ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని,ఉపాధ్యాయులు మొత్తం సమాజానికి బాధ్యత వహిస్తారని అన్నారు. బాల బాలికలను భావిభారతలుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా పెదన్న మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ మహమ్మద్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ దుదిపాల వెనుధర్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బక్కయ్య, పండరినాథ్, ఆబిద్ అలీ, సంతోష్ రెడ్డి, అంజయ్య, చంద్రయ్య, శ్రీనయ్య, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఆధార్ కోసం తప్పని తిప్పలు

**జయభేరి, తూప్రాన్, జనవరి 31 :**

తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో ప్రజల అనేక అవస్థలు తప్పడం లేదు. ఆధార్ కార్డు అప్డేట్, నూతన కార్డు, పేర్లు మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఆధార్ కేంద్రాలకు జనం ఉదయం 9 గంటల నుంచి క్యూ కడుతున్నారు.శుక్రవారం తుప్రాన్ కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు బారులు తీరారు. చిన్న పిల్లలను తీసుకొని ఉదయం 9 గంటలకు వచ్చి క్యూ లైన్లో నిలబడ్డామని ఇప్పటివరకు టిఫిన్, మంచినీరు కూడా తీసుకోలేదని వాపోతున్నారు. అధికారులు ఆధార్ కేంద్రాల సంఖ్య పెంచాలని స్థానికులు, పట్టణ వాసులు కోరుతున్నారు.అలాగే సమయ పాలనా లేకుండా రావడం, నిర్వాహకులు సరైన సమాధానం చెప్పక అనేక అడ్డకులు పెడుతున్నారు. అధికారులు స్పధించి తగిన చర్యలు తీసుకొవాలని కోరారు.

## అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఉదయం శ్రీ వాసవి మాతకు అభిషేకం నిర్వహించినారు. 102 మహిళలచే సామూహిక లలిత సహస్రనామ కుంకుమార్చన అగ్నిగుండ ప్రవేశ యజ్ఞం నిర్వహించినారు. సహజ కిడ్స్ స్కూల్ యాజమాన్యం సముద్రాల నరసింహ రేణుక గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులచే శ్రీ నరహరి మణికంఠ చే ఆధ్యాత్మిక పురస్కర గ్రహీత, కళా రత్న అవార్డు గ్రహీత చే వాసవి మాత దివ్య చరిత్ర కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు భక్తులు పాల్గొన్నారు.

# యెకుల రఘుపతి పదవీ విరమణ సన్మాన మహోత్సవం

- మాతృదేవోభవ.. పితృదేవోభవ... ఆచార్యదేవోభవ..

**జయభేరి, దేవరకొండ :**



మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అంటూ తల్లిదండ్రుల తర్వాత అంతటిస్థానని సమాజం గురువులకు ఇచ్చిందని, సమాజ స్థాపదలో గురువుల పాత్ర కీలకమైందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొమ్మే పల్లి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ యెకుల రఘుపతి పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాలలో గత 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ యెకుల రఘుపతి పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువులతో పూలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పదవి కాలంలో తాము చేసిన సేవలే గుర్తింపుని స్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బలరాం, రీజనల్ కోఆర్డినేటర్ బలరాం, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ బి హనుమాన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ పి. చెన్నయ్య, టి తిరుపతిరెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మొహమ్మద్ సిరాజ్ ఖాన్,పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేనుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ చెప్పుడు మాటలు విని తెలంగాణ ప్రజలు ఆగమైండ్రు..!

- కాంగ్రెస్ ది.. 420 పాలన అయిపాయే..!
- నేను కొడితే మామూలుగా ఉండదు రేవంత్ సర్కారుకు కెసిఆర్ మాస్ వార్నింగ్
- కాంగ్రెస్ నాయకులను ప్రజలే కొట్టే రోజులు వచ్చాయి
- రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ గెలుపు పక్క
- మాట్లాడుతున్న తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్

✍ జయభేరి, గజ్వేల్, జనవరి 31 :

నేను కొడితే మాములుగా ఉండదు అని,తెలంగాణ ప్రజలు తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్ కు ఓట్లేశారని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అత్యాశకు పోయి ఆగమైండ్రని చెప్పారు. తాను చెబితే ప్రజలు వినలేదని అన్నారు. ఇవాళ జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎర్రవల్లి ఫాంహౌస్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కైలాసంలో పెద్దపాము మింగిన ట్లయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇదో మంచి గుణపాఠమని చెప్పారు. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారని చెప్పారు. రైతు భరోసా ఇస్తారో లేదో..? ఇచ్చానా అదీ మోసమేనని అన్నారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏటా పెరిగిందని, ఇప్పుడు 13 వేలకోట్ల ఇంకమ్ పడిపోయిందని కాగ్ నివేదికలో పేర్కొందని కేసీఆర్ చెప్పారు. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయని అన్నారు. మరో నాలుగు నెలలైతే జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వస్తుందని అన్నారు. భూముల ధరలు బాగా పడిపోయాయని, రియల్ ఎస్టేట్ రంగం బాగా దెబ్బతిన్నదని అన్నారు. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని, దీంతో పిల్లలను తల్లి దండ్రులు తీసుకెళ్తున్నారని చెప్పారు. మళ్లీ పాత కాంగ్రెస్ మొపైందని చెప్పారు. కరెంటు కోతలు ఉన్నాయని, మంచినీళ్లు సరిగా రావడం లేదని అన్నారు. ఇప్పుడే కరెంటు కోతలుంటే.. ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏమిటని అన్నారు.





**నేను కొడితే మామూలుగా ఉండదు...**

ఇన్ని రోజులు తాను మౌనంగా, గంభీరంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, ఆ పార్టీ వాళ్లు దొరికితే కొ ట్టేటట్టు ఉన్నారని అన్నారు. నిన్న కాంగ్రెస్ వాళ్లు ట్విట్టర్ లో పోల్ పోడితే మనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. రైతు బంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని ఆనాడే చెప్పా నన్నారు. రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడేపడుకున్నాయని చెప్పారు. కాళేశ్వరం ఇలా అన్ని ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని అన్నారు. సంగ మేశ్వరం, బసవేశ్వరం ప్రాజెక్టుల కోసం పోరాడు తామని పిలుపునిచ్చారు. రాబోయే ఫిబ్రవరి నెలా ఖరున భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేసీఆర్ చెప్పారు. తాను కొడితే మామూలుగా కాదు గట్టిగా కొట్టడం తనకు అలవాటని చెప్పారు. సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావుతోపాటు కోహిర్, జహీరాబాద్, ఝరాసంఘం, మొగుడం పల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నా ఫామ్ హౌస్ లో అల్లం, ఎల్లిగడ్డ తప్ప ఏం లేవ్.!**

కాంగ్రెస్ వాళ్లు మాట్లాడితే ఫాంహౌస్.. ఫాంహౌస్ అంటున్నారని, ఇక్కడ అల్లం, ఎల్లిగడ్డ తప్ప ఏమీ లేవని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే వాళ్లకు తలా ఓ పార ఇచ్చి తవ్వుకోమ్మని చెబుతామని అన్నారు. రాష్ట్రంలో కచ్చితంగా రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని కేసీఆర్ అన్నారు.



## కన్నుల పండుగగా జరిగిన ఉపనయన కార్యక్రమం

- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆలయ మర్యాదలతో సత్కరించిన ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పందరి సంతోష్ కుమార్

✍ జయభేరి, జనవరి 31:

తూంకుంట మున్సిపాలిటీ లోని పొతాయిపల్లి గ్రామంలో వెలసిన శ్రీరామభద్ర క్షేత్రంలో ఉపనయన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు, ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పందరి సంతోష్ కుమార్ ఘన స్వాగతం పలికి నక్షత్ర హారతి అందించారు. అనంతరం మంత్రిని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా మంత్రి ఆలయంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక క్షేత్రంలో జరుగుతున్న క్రతువులు, గోశాల , వేద పాఠశాలను ఆలయ వ్యవస్థాపకులు మంత్రికి చూపెట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముడుచింతలపల్లి ఎంపిడివో వత్సాలాదేవి పదవి విరమణ

- ఎంపిడివో కు ఘన సన్మానం. మోమెంటో లతో సత్కారం



✍ జయభేరి, జనవరి 31:

ముడుచింతలపల్లి మండల ఎంపిడివో గా విధులు నిర్వర్తిస్తున్న వత్సలాదేవి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు పదవీ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు శాఖల అధికారులు, మాజి ప్రజా ప్రతినిధులు హాజరై ఎంపిడివో వత్సలాదేవిని పూలమాలలు, శాలువాలు, మెమోంటో లతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనేది సర్వ సాధారణం అని, విధి నిర్వహణలో మనం చేసే పనులే చిరకాలం గుర్తిండిపోతాయని తెలిపారు. మండల అభివృద్ధిలో ఎంపిడివో పాత్ర ఎనలేనిది ఈ సందర్భంగా వారు వెల్లడించారు. అనంతరం ఎంపిడివో వత్సాలా దేవి మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి సహకారంతో పనులు నిర్వర్తించామని తనకు అందరూ సహాయ సహకారాలు అందించారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా దంపతులు (ఎంపీడీవో) వత్సలా దేని రామారావులను వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, వంచాయితీకార్యదర్శులు శాలువాలతో సత్కరించారు.



## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

✍ జయభేరి, దేవరకొండ :

శేరిపల్లి లో జక్కుల సత్తయ్య చనిపోవడం జరిగింది. జక్కుల కొండల్ వారి కుటుంబాన్ని పరామర్శించి మరణించిన కుటుంబానికి తన వంతు మాడెం లింగమ్మ మదార్ ఫౌండేషన్ ద్వారా 5,000 రూపాయలు ఆర్థిక సాహాయం చేసినారు. జక్కుల సత్తయ్య కుటుంబం సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## తణుకులో విషాదం.. తుపాకీతో కాల్చుకొని ఎస్ఐ ఆత్మహత్య

✍ జయభేరి, ఏలూరు, జనవరి 31:

తుపాకీతో కాల్చుకొని ఎస్ఐ మృతి చెందిన ఘటన తణుకు రూరల్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. తణుకు రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్న ఏజీఎస్ మూర్తి ఇటీవల పలు ఆరోపణలు నేపథ్యంలో ఉన్నతాధికారులు వీఆర్ కు పంపించారు. ఇవాళ ఉదయం స్టేషన్ కు వెళ్లిన ఆయన తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్ఐ ఆత్మహత్య కలకలం రేపుతోంది. శుక్రవారం ఉదయం తణుకు రూరల్ పోలీస్టేషన్ లో రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఇటీవల ఎస్ఐపై పలు అవినీత ఆరోపణలు రావడంతో అధికారులు అతన్ని సస్పెండ్ చేశారు. ఈ తరుణంలో ఆత్మహత్యకు పాల్పిడినట్లు తెలుస్తోంది. ఏజీఎస్ మూర్తి తణుకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తనపై అవినీతి ఆరోపణలు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు సమాచారం. దీంతో శుక్రవారం మార్నింగ్ పోలీస్టేషన్‌కు వచ్చిన మూర్తి.. తోటి పోలీసులు చూస్తుండగానే.. తుపాకీతో కాల్చుకున్నారు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు సమీప ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఎస్ఐ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మూర్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న అతన్ని కుంటుబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకపోయిన సస్పెండ్‌కు గురవడంతో తమ కుమారుడు ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని తల్లిదండ్రులు వాపోతున్నారు. అయితే ఎస్ఐ మూర్తి ఆత్మహత్య జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇదిలా ఉంటే.. ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు ఆటోడ్రైవర్ బలి అయ్యాడు. ఫేస్‌బుక్‌లో సూసైడ్ నోట్ పోస్టు చేసి సత్తిబాబు అనే డ్రైవర్ సూసైడ్ చేసుకున్నాడు. కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన ఘటన కలకలం రేపుతోంది. విస్తార్ ఆటో ఫైనాన్స్ కంపెనీలో 7 లక్షల 80 వేల లోన్ తీసుకున్న సత్తిబాబు ఈ నెల EMi చెల్లించలేదు. తన భార్యకు హెల్త్ ఇష్యూస్ రావడం వల్లే లేట్ అయిందని కంపెనీ ప్రతినిధులకు చెప్పినప్పటికి వినలేదు. ఇంటిని తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నారని.. ఈ నెల 28న ఇంటి గోడకు నోటీస్ అంటించారు. అంతటితో ఆగకుండా ఆటో స్టాండ్‌కు వెళ్లి విస్తార్ కంపెనీ ప్రతినిధులు నానాయాగీ చేశారు. తన చావుకు విస్తార్ కంపెనీ ప్రతినిధులే కారణమని సూసైడ్ నోట్ రాసి చనిపోయాడు. భార్య, ఇద్దరు పిల్లలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య తెలంగాణకు కట్టుబడి ఉన్నాము

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 31:



ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. నూతన భవనాన్ని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న భవనం కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని నిర్ణయించారు. భవన నిర్మాణానికి సుమారు రూ.2500 కోట్ల నుంచి రూ.2700 కోట్ల వరకు వ్యయం కానుందని అంచనా.ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం, తెలంగాణ సమాజం చాలా సంతోషిస్తున్న రోజు అంటూ ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల కల సహకారం చేసేందుకు కృషి చేశాం అన్నారు. ఉస్మానియా హాస్పిటల్ హెరిటేజ్ భవనం.. కోర్టులో కేసు వల్ల లేట్ అయిందని, ప్రస్తుతం 26 ఎకరాల విస్తీర్ణంలో 2000 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 8 కొత్త డిపార్ట్మెంట్స్ మొత్తంగా 40 డిపార్ట్మెంట్స్ ఏర్పాటు చేశాం అన్నారు.ఏ మారుమూల ప్రాంతం నుండి వచ్చినా ఈ డిపార్ట్మెంట్ లేదు అని నిరాశ చెందకూడదు అని.. అన్ని డిపార్ట్మెంట్స్ నిర్మించాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. భవన నిర్మాణానికి సుమారు రూ.2500 కోట్ల నుంచి రూ.2700 కోట్ల నిర్మాణం చేపడుతున్నాం అన్నారు. 2 సంవత్సరాల్లో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తాం అని రాజనర్సింహ వెల్లడించారు.చుట్టు ప్రక్కల వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా నాలుగు వైపులా రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేస్తాం అన్నారు. భవిష్యత్తులో మిగితా హెలి అంబులెన్స్ నిర్మాణం చేపడుతాం అని తెలిపారు. ఉన్న 38 ఎకరాల్లో 26 ఎకరాలు తీసుకున్నాం అని, ఎవరికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హాస్పటల్ నిర్మాణం తరువాత చిరు వ్యాపారం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో హాస్పటల్ చుట్టూ స్కైవాక్ నిర్మాణం చేపడతామన్నారు. ఎప్పుడైనా ప్రజా అభిప్రాయం గౌరవిస్తాం అని పేర్కొన్నారు.ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్స్‌కు ప్రత్యేకంగా హాస్టల్ భవనాల నిర్మాణానికి సూచనలు చేశాం అన్నారు. పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలోనూ తగు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైనచోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించేలా చేస్తామని వెల్లడించారు.

## ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండీ



- కమిషనర్ ఎన్.మౌర్య

✍ జయభేరి, తిరుపతి:

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదాయాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందించాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కావెంజర్స్ కాలని వాసులకు కావాల్సిన అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి

- పి రవీందర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్
- కెవిఎస్ హరీష్ బాబు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి



✍ జయభేరి, దేవరకొండ :


పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరీష్ బాబు ఆకస్మిక తనికి నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిల మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేస్తున్నారా?లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రతీ రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. తాజా కూరగాయలు ,నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు.

## వంగ పెద్దన్న స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సినీయర్ స్కూల్ అసిస్టెంట్ వంగా పెద్దన్న ఉద్యోగ విరమణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యదర్శి అంకం చంద్రమౌళి, కార్యవర్గం పెద్దన్న దంపతులను పూలదండలు , శాలువతో సత్కరించినారు. వారు మాట్లాడుతూ పెద్దన్నను మన పెన్షనర్స్ సంఘంనకు సగౌరవముగా ఆహ్వానిస్తున్నాము. ఇప్పటి నుండి మీ సేవలు పెన్షనర్స్ సంఘానికి అవసరము ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు చెరిపల్లి శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, ఆడిటర్ చెన్నయ్య,ఆరాల మారేషం, బోలుసాని సత్యనారాయణ, అలంపల్లి శ్రీనివాసులు, సముద్రాల సీనయ్య (గుడిపల్లి ఎంఈఓ) వనం బిక్షమయ్య, లోకేష్, చెన్నాగాని ఈదయ్య తదితరులు పాలుగోన్నారు.




# అదే కష్టమైన విషయం..

## పూజాహెగ్డే ఆసక్తికర వ్యాఖ్యలు

పూజాహెగ్డే కథానాయికగా నటించిన హిందీ చిత్రం 'దేవ' శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. షాహిద్‌కపూర్ కథానాయకుడు. ఈ చిత్రంలో జర్నలిస్ట్ పాత్రలో నటించింది పూజాహెగ్డే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దక్షిణాది, ఉత్తరాది సినిమా ఇండస్ట్రీల మధ్య ఉన్న తేడా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది పూజాహెగ్డే. వివిధ ప్రాంతాల సంస్కృతులతో పాటు పాత్ర తాలూకు మేనరిజమ్స్‌ను అర్థం చేసుకోవడం నటీనటులకు చాలా ముఖ్యమని అభిప్రాయపడింది. 'దక్షిణాది సిటీ అమ్మాయికి, ఉత్తరాదిన పెరిగిన సిటీ అమ్మాయిల మనస్తత్వాలు, వారు కనబరిచే మేనరిజమ్స్‌లో చాల తేడా కనిపిస్తుంది. అవి అర్థం చేసుకుంటేనే పాత్రకు న్యాయం చేయగలం. సౌత్ సినిమాల్లో సిటీ గర్ల్ పాత్ర చేస్తున్నప్పుడు వారి హావభావాలు పూర్తిగా వేరుగా ఉంటాయి. వాటిని అర్థం చేసుకోవాలి. ఇలాంటి విషయాలు చిన్నగా అనిపించినా పాత్ర పోషణలో అవే కష్టమైన విషయాలు' అని చెప్పింది. సినిమాల ఫెయిల్యూర్స్ విషయంలో అస్సలు నిరుత్సాహపడలేదని, ప్రయత్నం చేస్తూ పోవడమే తనకు తెలుసని పూజాహెగ్డే పేర్కొంది.





# 30కోట్ల పారితోషికం

మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో ప్రియాంక చోప్రా కథానాయిక దాదాపుగా ఖరారైట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం ప్రియాంకచోప్రాకు 30కోట్ల భారీ పారితోషికం అందించనున్నారని తెలిసింది. ఒకవేళ ఈ వార్తే నిజమైతే.. భారతీయ సినిమాలో ఓ కథానాయిక స్వీకరించే అత్యధిక పారితోషికం ఇదే అవుతుంది. ఈ సినిమా కోసం ప్రియాంకచోప్రా దాదాపు 50కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందట. దాదాపు నెలకుపైగా సాగిన చర్చల అనంతరం ప్రియాంకచోప్రా రెమ్యునరేషన్‌ను 30కోట్లకు ఫిక్స్ చేశారట. ఏదిఏమైనా ఈ సినిమా ద్వారా భారతీయ సినిమాలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకోబోతున్న కథానాయికగా ప్రియాంకచోప్రా సరకొత్త ఘనతను సాధించబోతున్నది ట్రేడ్‌వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఓహో రత్తమ్మ..

విశ్వక్‌సేన్ నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఇందులో ఆయన సోను మోడల్, లైలాగా డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించనున్నారు. లైలా పాత్ర తాలూకు లుక్స్ ఇప్పటికే సినిమాపై ఆసక్తిని పెంచాయి. రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సాహు గారపాటి నిర్మాత. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం సినిమాలోని మూడో పాట 'ఓహో రత్తమ్మ' విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఈ పాటను పెంచల్‌దాస్ రచించడంతో పాటు మధుప్రియలో కలిసి ఆలపించారు. జానపద శైలిలో ఈ పాట సాగింది. దీనికి సోషల్‌మీడియాలో పాపులర్ అయిన 'కోయారే కోయ్ కోయ్..' అనే ట్రాక్‌ను చేర్చడం వినోదాన్ని పండించింది. విశ్వక్‌సేన్ నృత్యాలు, కథానాయిక ఆకాంక్షశర్మ గ్లామర్ పాటలో ప్రధానాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, దర్శకత్వం: రామ్‌నారాయణ్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com